TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక :17 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.11.08.2025 పేజీలు : 4, వెల:రూ.1.00

## పీఆర్ చట్టం-2018 ప్రకారమేస్థానిక ఎన్నికలు!



హైదరాబాద్:అమృత్ తెలంగాణ: తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం–2018 ప్రకారమే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించినట్టు సమాచారం. రేవంత్‌రెడ్డి సర్కార్ ముందు అంతకుమించి మరో మార్గం ఏమీ లేనందున, ఇక ఎన్నికలు ఆలస్యం చేయకూడదని భావిస్తున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఆర్డినెన్స్ ప్రతిని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ రాష్ట్రపతి పరిశీలన కోసం పంపిన విషయం తెలిసిందే. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం–2018లోని సెక్షన్ 285(ఏ)లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు దాటరాదనే నిబంధనను తొలగించాలనేది ఈ ఆర్డినెన్స్ సారాంశం. దానితో పాటే అసెంబ్లీలో తీర్మానం చేసిన మరో రెండు బిల్లుల్ని ప్రభుత్వం కేంద్రానికి పంపింది. అవి కూడా రాష్ట్రపతి వద్దే పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని ఆమోదించాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి నేతృత్వంలో మూడురోజులు ఢిల్లీలో ప్రజాప్రతినిధులు ఆందోళనలు చేపట్టారు. అయినా కేంద్ర ప్రభుత్వం రేవంత్ సర్కార్ ప్రతిపాదనల్ని ఏమాత్రం పట్టించుకోలేదు. ఫలితంగా 2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం స్థానిక ఎన్నికలకు వెళ్లడం తప్ప, మరో ప్రత్యామ్నాయం లేని పరిస్థితి ఏర్పడింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఎలా అమలు చేయాలనే దానిపై ప్రభుత్వం అనేక చర్చోపచర్చలు జరిపింది. ప్రత్యామ్నాయాలకోసం అన్వేషించింది. బీసీ సంఘాల నేతలతో పాటు, న్యాయకోవిదులనూ సంప్రదించింది. అయినా ప్రత్యామ్నాయం దొరకలేదు. మరోవైపు 90 రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఈ ఏడాది జూన్ 25న తీర్పు వెలువరించింది. ఆ గడువు సెప్టెంబర్ 30తో ముగుస్తుంది. 30 రోజుల్లో రిజర్వేషన్లు ఖరారు చేసి, మిగిలిన 60 రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తిచేయాలనేది ఆ తీర్పు సారాశం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం వేచిచూడటంతో ఇప్పటికే 40 రోజుల గడువు ముగిసిపోయింది. ఇక ఎన్నికల నిర్వహణకు మిగిలింది కేవలం 50 రోజులు మాత్రమే. ఈ నేపథ్యంలో కేసీఆర్ సర్కార్ చేసిన 2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఎన్నికలు నిర్వహించక తప్పని పరిస్థితి ఏర్పడింది. దీనిపై ఈనెల 13 లేదా 14వ తేదీల్లో టీపీసీసీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ (పీఏసీ) సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకోవాలని కాంగ్రెస్‌పార్టీ నిర్ణయించింది. పార్టీ పరంగా 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు అంశంపై కూడా ఆ మీటింగ్‌లోనే నిర్ణయం తీసుకోనున్నారు.

ఓటర్ల జాబితాలు సిద్ధం

స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలకు 2019లో చివరిసారిగా ఎన్నికలు జరిగాయి. 2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారమే వీటిని నిర్వహించారు. అయితే ఆ తర్వాత రాష్ట్రంలో ఓటర్ల జాబితా సవరణలు జరిగాయి. వాటి ప్రకారమే అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. తాజాగా గ్రామ పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాలను సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ శాఖ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఆ తర్వాత వాటిని వార్డుల వారీగా గ్రామ కార్యదర్శులు ఓటరు జాబితాలను సరిపోల్చాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియను ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రారంభించింది. వచ్చే వారంలో ముసాయిదా ఓటర్ల జాబితా సిద్ధం అవుతుందనీ, వాటిపై అభ్యంతరాలు, సలహాలు, సూచనలు స్వీకరించేందుకు 15 రోజులు గడువు ఉంటుందని ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం తమకు స్పష్టత ఇస్తే, ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం హైకోర్టుకు రాతపూర్వకంగా స్పష్టం చేసింది.

స్థానాలూ ఖరారు

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది జులై 16న జెడ్‌పీటీసీ, ఎమ్‌పీటీసీ, గ్రామ పంచాయతీ స్థానాలకు ఖరారుచేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. దాని ప్రకారం 31 జెడ్‌పీ స్థానాలను ఖరారు చేశారు. 566 ఎమ్‌పీపీ/జెడ్‌పీటీసీ స్థానాలు, 5,773 ఎమ్‌పీటీసీ స్థానాలు ఖరారు అయ్యాయి. అలాగే 12,778 గ్రామపంచాయతీలు, 1.12 లక్షల వార్డుల్ని ఖరారు చేశారు.

## దసరా తర్వాత యాత్ర చేస్తా: ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్:అమృత్ తెలంగాణ: తెలంగాణకు కొంగు బంగారం.. ప్రకృతి ఇచ్చిన వరం అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి ఆఫీస్‌లో హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్, సింగరేణి జాగృతి, హెచ్ఎంఎస్ నాయకులతో ఎమ్మెల్సీ కవిత సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సింగరేణి ఏరియా మినీ ఇండియాగా మారిందని అన్నారు. తెలంగాణ వచ్చాక సింగరేణిలో పనిచేస్తున్న వారికి డిపెండెంట్ ఉద్యోగాలు వచ్చాయి. ప్రస్తుతం 40 వేల మంది ఉద్యోగులు సింగరేణిలో పనిచేస్తున్నారు. ఇప్పటివరకు కేవలం 18 నుంచి 20శాతం వరకు బొగ్గుమాత్రమే వెలికితీశాము. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిలో అండర్ గ్రౌండ్ మైన్స్ ఓపెన్ చేయాలి. హెచ్ఎంఎస్‌తో కలిసి సింగరేణి జాగృతి పనిచేస్తుందని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, హక్కుల కోసం పనిచేస్తామని అన్నారు.సింగరేణిలో అంతర్గత ఉద్యోగాలను భర్తీ చేయాలి. కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి. సరైన వేతనాలు ఇవ్వాలి. ఈ డిమాండ్ల అమలు కోసం దసరా తర్వాత సింగరేణి బొగ్గు గనుల ప్రాంతంలో జాగృతి, హెచ్ఎంఎస్ కలిసి యాత్ర చేస్తామని కవిత కీలక ప్రకటన చేశారు.

## మోడీతో కలిసి మెట్రోలో ప్రయాణించిన సీఎం, డీకే శివకుమార్



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: కర్ణాటక రాజధాని బెంగళూరులో ఆసక్తికర దృశ్యం ఆవిష్కృతమైంది. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లు బెంగళూరులో జరిగిన మెట్రో ప్రారంభోత్సవ వేడుకలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిశారు. ఆదివారం బెంగళూరులో ఎల్లో లైన్ మెట్రో సేవల ప్రారంభోత్సవానికి ప్రధాని మోడీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్‌వీ రోడ్ మెట్రో స్టేషన్‌లో ప్రధానికి స్వాగతం పలికిన సీఎం సిద్ధరామయ్య.. పుష్పగుచ్ఛం అందిస్తూ మోడీని పలకరించారు. ఇక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ప్రాజెక్టు వివరాలను ప్రధానికి వివరించారు. కార్యక్రమం పూర్తయ్యాక ముగ్గురు నేతలు కలిసి కొత్త మెట్రో రైలులో ప్రయాణించారు.

## గేట్ వే ఆఫ్ హైదరాబాద్





హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియాలో చేపట్టే మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్‌ను బహుళ ప్రయోజనాలుండేలా అత్యంత అధునాతనంగా నిర్మించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను అదేశించారు. ఆయా ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు స్వాగతం పలికేలా హైదరాబాద్ ముఖద్వారం గా హిమాయత్‌సాగర్ గాంధీ సరోవర్ దగ్గర ఓఆర్ఆర్‌పై 'గేట్ వే అఫ్ హైదరాబాద్' నిర్మించాలని సూచించారు. ఓఆర్ఆర్‌కు ఒక వైపున ఎకో థీమ్ పార్క్ అభివద్ధి చేసి మరోవైపున బాపూఘాట్ వైపు భారీ ఐకానిక్ టవర్ నిర్మించాలని చెప్పారు. అందుకు తగినవిధంగా డిజైన్లు రూపొందించాలని సీఎం అదేశించారు. ఓఆర్ఆర్‌కు ఒక వైపున ఉండే ఎకో థీమ్ పార్క్.. మరో వైపున నిర్మించే ఐకానిక్ టవర్‌కు చేరుకునేందుకు ప్రయాణా లకు వీలుగా ఎలివేటెడ్ గేట్ వే నిర్మించి దాన్ని 'గేట్ వే అఫ్ హైదరాబాద'గా డిజైన్ చేయాలని సూచించారు. బాపూఘాట్ చుట్టూ ఉన్న ఏరియాను వరల్డ్ క్లాస్‌జోన్‌గా అందరిని ఆకట్టుకునేలా డిజైన్ చేయాలని చెప్పారు. హిమాయత్‌సాగర్ దగ్గర అప్రోచ్ రోడ్డు నుంచి అత్తాపూర్‌వైపు వెళ్లేందుకు కొత్త ఫ్లైఓవర్ నిర్మించాలనీ, గాంధీ సరోవర్ చుట్టూ ఈ ఫ్లైఓవర్ కనెక్టివ్ కారిడార్‌లా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఎయిర్‌పోర్ట్ నుంచి నేరుగా గాంధీ సరోవర్‌కు చేరుకునేలా ఈ కనెక్టివిటీ ఉండాలన్నారు. గాంధీ సరోవర్ వద్ద నిర్మించే ఐకానిక్ టవర్ పరిస్థితులను బట్టి ప్రపంచంలోనే అత్యంత ఎత్తుగా నిర్మించాలని చెప్పారు.

తాగునీటితోపాటు..

తాగునీటితోపాటు వరదనీటి నిర్వహణకు వీలుగా మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్ ఉండాలనీ, వివిధ దేశాల్లో అమల్లో ఉన్న ప్రాజెక్ట్ నమూనాలు పరిశీలించాలని సీఎం చెప్పారు. ఉస్మాన్‌సాగర్ హిమాయత్‌సాగర్ తాగునీటిని హైదరాబాద్ నగర అవసరాలు తీర్చేందుకు మరింత సమర్ధంగా వినియోగించుకునేలా ప్లానింగ్ చేయాలన్నారు. స్థలం వథా కాకుండా మూసీ పరివాహక ప్రాంతం ఇరువైపులా అండర్‌గ్రౌండ్‌లో భారీగా వాటర్ స్టోరేజీ సంపు నిర్మించే సదుపాయాలు, అక్కడి నుంచి వాటర్ ట్రాన్స్‌పోర్ట్ జరిగేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. గాంధీసరోవర్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివద్ధి చేసే పనులకు వాటర్‌ఫ్లో స్టడీస్ పక్కాగా చేసుకోవాలని అధికారులను అప్రమత్తం చేశారు. రెండు నెలల్లో టెండర్లు పిలిచేందుకు వీలుగా పనుల వేగం పెంచాలని ముఖ్యమంత్రి అధికారులను అదేశించారు.

## ఓట్ చోరీ వెబ్ సైట్ ప్రారంభించిన రాహుల్ గాంధీ




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) లక్ష్యంగా తన విమర్శల దాడిని మరింత తీవ్రతరం చేశారు. డిజిటల్ ఓటర్ల జాబితాను విడుదల చేయాలన్న తన డిమాండ్‌కు ప్రజల మద్దతు కూడగట్టేందుకు 'ఓట్ చోరీ' పేరుతో నేడు ఒక వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. దేశంలో ఓట్ల దొంగతనం జరుగుతోందని, దానిని అడ్డుకోవడానికి ప్రతి ఒక్కరూ మద్దతివ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రచారానికి సంబంధించి రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా ఒక వీడియోను పంచుకున్నారు. "వోట్ చోరీని బహిర్గతం చేయడం చాలా కీలకం" అని ఆయన పేర్కొన్నారు. "దేశంలో జరుగుతున్న ఓట్ల దొంగతనాన్ని ఆపేందుకు ప్రారంభించిన ఈ ప్రచారానికి మనస్ఫూర్తిగా మద్దతివ్వండి. ఇది ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేస్తున్న పోరాటం" అని ఆయన అన్నారు. స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాతమైన ఎన్నికలకు స్వచ్ఛమైన ఓటర్ల జాబితా అత్యంత ఆవశ్యకమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు, పార్టీలు ఓటర్ల జాబితాను తనిఖీ చేసేందుకు వీలుగా ఈసీఐ పారదర్శకంగా వ్యవహరించి డిజిటల్ ఓటర్ల జాబితాను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రచారానికి మద్దతుగా votechori.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని లేదా 9650003420 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని ఆయన కోరారు.

## ఫిల్మ్ ఫెడరేషన్ ఎదుట సినీ కార్మికుల భారీ ఆందోళన

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: వేతనాలు 30శాతం పెంచాలని సినీ కార్మికులు పలు రోజులుగా నిరసనలు చేపట్టిన విషయం తెలిసిందే. తాజాగా హైదరాబాద్‌లోని ఫిల్మ్ ఫెడరేషన్ కార్యాలయం వద్ద సినీ కార్మికులు ఆందోళన చేపట్టారు. కృష్ణానగర్ నుంచి 24 యూనియన్ల కార్మికులు భారీగా తరలి వచ్చారు. వేతనాలు పెంచాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. శనివారం నిర్మాతలు, కార్మిక సంఘాలకు మధ్య జరిగిన చర్చలు విఫలం అయ్యాయి. మూడు కేటగిరీలుగా విభజించి, కార్మికుల వేతనాల్ని పెంచాలని నిర్మాతల నిర్ణయం తీసుకున్నారు. అయితే.. నిర్మాతల నిర్ణయంపై కార్మిక సంఘాలు అసంతృప్తి చెందాయి. ఈ నేపథ్యంలో ఆదివారం ఫిల్మ్ ఫెడరేషన్ కార్యాలయం వద్ద సినీ కార్మికుల ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఫిల్మ్ ఫెడరేషన్ సభ్యులు మాట్లాడుతూ.. కొందరికి మాత్రమే వేతనాలు పెంచుతామనడం తప్పు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై ఏ షూటింగ్స్ జరగవని, నిర్మాత విశ్వప్రసాద్ మాకు నోటీసులు ఎందుకు పంపారో అర్థం కావడం లేదన్నారు. మేము ఛాంబర్‌తో మాత్రమే మాట్లాడతామని స్పష్టం చేశారు. పీపుల్స్ మీడియా మాకు రూ. 90 లక్షల బకాయి ఉందని ఆరోపించారు. చిరంజీవి మాతో టచ్ లోనే ఉన్నారని, మంత్రి కోమటిరెడ్డి కార్మికుల పక్షాన నిలబడ్డారని, రేపు మంత్రిని కలవనున్నట్లు ఫిల్మ్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ అనిల్ కీలక వ్యాఖ్యలు చేశారు. స్కిల్ లేదని ఎలా అంటారు.. అని ఫైటర్స్ యూనియన్ కార్మికులు మీడియాతో మాట్లాడారు. వేతనాలు పెంచాలని అడిగితే కేసులు వేస్తారా..? వచ్చే ఆదాయంలో మేము వాటాలు అడగట్లేదని నిలదీశారు.

## సబ్ స్టేషన్లకు స్థలం కావలెను..



అమృత్ తెలంగాణ: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా 89 సబ్ స్టేషన్లను కొత్తగా నిర్మించాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ నిర్ణయించింది. ఇందుకు గ్లోబల్ టెండర్లను సైతం పిలిచారు. మూడుసార్లు టెండర్ నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ ఎవరూ ముందుకు రాకపోవడంతో ఒక్కొక్కటిగా టెండర్లు పిలుస్తున్నారు. కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణానికి టీజీ ఎస్పీడీసీఎల్ సిద్ధంగా ఉన్నప్పటికీ, నిర్మాణాలకు అవసరమైన భూములు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఆయా జోన్లలో రెవెన్యూ యంత్రాంగం కేటాయించిన భూములపై అనేక వివాదాలు ఉండటంతో కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణ ప్రక్రియ ముందుకు సాగడం లేదు. అయితే, ముందుగా స్థలాల సమస్యలేని చోట మాత్రమే టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

రూ.420 కోట్ల అంచనా వ్యయం

రోజురోజుకూ పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని మెట్రో, రంగారెడ్డి, మేడ్చల్ జోన్ల పరిధిలో రూ.420 కోట్ల అంచనా వ్యయంతో రానున్న ఐదేండ్ల నాటికి 89 కొత్త 33/11 కేవీ సబ్‌స్టేషన్లు నిర్మించాలని టీజీఎస్పీడీసీఎల్ నిర్ణయించింది. ఒక్కో సబ్‌స్టేషన్ ఏర్పాటుకు 1500–2000 గజాల స్థలం అవసరం కాగా.. ఇండోర్ సబ్‌స్టేషన్‌కు కనీసం 600 గజాల జాగా కావాల్సి ఉంటుంది. ఎంపిక చేసిన ప్రాంతాల్లో సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు భూములను కేటాయించాల్సిందిగా ప్రభుత్వానికి ఎస్పీడీసీఎల్ లేఖ రాసింది. కొన్నిచోట్ల అనువైన భూములు లేకపోవడం, ఉన్నది కూడా కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లిపోవడం, శివారు ప్రాంతాల్లో కేటాయించిన భూములపై కూడా వివాదాలు కొనసాగుతుండటం తదితర కారణాలతో కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణానికి స్థల లభ్యత ప్రధాన అడ్డంకిగా మారింది.

మెట్రో, రంగారెడ్డి జోన్లలో ఇబ్బందులు..!

కోర్ సిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో సబ్ స్టేషన్లకు భూముల కొరత ప్రధాన అడ్డంకిగా మారింది. బంజారాహిల్స్ సర్కిల్‌లో 5, సికింద్రాబాద్ సర్కిర్ పరిధిలో 14, హైదరాబాద్ సెంట్రల్ పరిధిలో 10, సౌత్ పరిధిలో 12 ప్రాంతాల్లో సబ్ స్టేషన్ల నిర్మాణానికి సిద్ధమైనా.. భూములు దొరకడం లేదు. రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ డిస్కంకు కేటాయించిన భూముల్లో వివాదాలు కొనసాగుతున్నాయి. కొన్ని కోర్టు పరిధిలో ఉండగా, మరికొన్ని ప్రయివేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లాయి. సైబర్ సిటీ సర్కిల్ పరిధిలో మోకి, నెర్నంపూర్, బొటానికల్ గార్డెన్. నల్లగుండ్లహుణ, హఫీజ్‌పేట 8వ బెటాలియన్ సహా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని గౌస్‌నగర్, కింగ్స్ కాలనీ, సూరనగర్, మీరాలం పార్క్, బైరాగిగూడ, హుడాహెచ్ఎస్బీ, శాతందాయి, పీఅండ్‌టీ కాలనీ, ఓమన్‌నగర్, లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డు కాలనీ తదితర చోట్ల సబ్‌స్టేషన్లు వస్తాయి. సరూర్‌నగర్ సర్కిల్ పరిధిలో మన్సూరాబాద్ పెద్ద చెరువు, బీఎన్‌రెడ్డి నగర్, హెచ్ఎం డబ్ల్యూఎస్ సాహెబ్‌నగర్, బడంగ్‌పేట, డంపింగ్‌యార్డు, బండ్లగూడ ఏసీపీ ప్లాంట్, కుంట్లూరు మదర్ డెయిరీ వద్ద కొత్త సబ్ స్టేషన్లు వస్తాయి. స్థలాలు దొరికితే ఈ ప్రాంతాల్లో సబ్ స్టేషన్ల నిర్మాణాలు చేపట్టేందుకు డిస్కం సిద్ధంగా ఉంది. మేడ్చల్ జోన్‌లో ప్రతిపాదించిన ప్రాంతాల్లో సబ్ స్టేషన్ల నిర్మాణానికి అనుకూలంగా స్థలాలు ఉండటంతో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తడం లేదని డిస్కం అధికారులు చెబుతున్నారు.

# కోవలక్ష్మి వెంటనే శ్యామ్ నాయక్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్

## కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా ఎస్ టి సెల్ చైర్మన్ బాణావత్ గోవింద నాయక్



బనవత్ గోవింద్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్

అమృత్ తెలంగాణ ఖానాపూర్ నియోజకవర్గ న్యూస్ : ఆసిఫాబాద్ కొమరం భీం జిల్లాలో ప్రభుత్వ నిర్వహించిన కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అజ్మీర శ్యాం నాయక్ గారిని అవమానించిన తీరు గమనించినట్లయితే ఒక గిరిజన ఎమ్మెల్యే అయి ఉండి తెలంగాణ ప్రభుత్వం ఆదివాసీల లంబాడి గిరిజనుల కోసం చేస్తున్న అభివృద్ధిని చూడలేక దొరల పార్టీలో పనిచేసి దొరల లాగా ప్రవర్తించడం అలవాటయిపోయి ప్రజా ప్రభుత్వంలో ఒక సామాన్య కార్యకర్తగా ప్రజల కోసం ప్రశ్నించినందుకు శ్యామ్ నాయక్ గారిని ప్రభుత్వ అధికారుల ముందు అవమానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము వెంటనే శ్యాం నాయక్ గారికి క్షమాపణ చెప్పకపోతే ఎమ్మెల్యే గారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించడం జరిగింది

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆదిలాబాద్ జిల్లా మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు కొప్పుల రమేష్



నూతన జంటకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న మాల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆదిలాబాద్ జిల్లా మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు కొప్పుల రమేష్ సాయి ఫంక్షన్ హాల్ బోద్ లో నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎల్క రాజు మరియు అశోక్ సురేందర్ బత్తుల ఉష మరియు మాల సోదరులు పాల్గొనడం జరిగింది

# ముధోల్‌లో పశువుల దొంగతనం



ముధోల్: అమృత్ తెలంగాణ: నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో పశువుల దొంగతనలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గత వారం క్రితం ముధోల్ గ్రామానికి చెందిన రైతు హంగిర్గా బోజన్నకు చెందిన పశువులు చోరికి గురి అయిన విషయం తెలిసిందే. ఈ కేసులో సిఐ మల్లేష్ ఆధ్వర్యంలో దొంగల ఆచూకీ కోసం గాలిస్తున్నారు. ఇప్పటికే ఓ వాహనంను స్వాధీనం చేసుకున్నారు. అయితే తాజాగా ముధోల్‌లోని బాబుపటేల్ అనే రైతు రెండు ఎద్దులను శనివారం రాత్రి గుర్తు తెలియని దొంగలు చోరికి యత్నించారు. ఎద్దులు వారిపై దాడికి యత్నించటంతో దొంగలు పరారు అయ్యారు. ఈ ఎద్దులు స్థానిక హనుమాన్ మందిరం వరకు వేళ్ళాయి. అక్కడ ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా భక్తి పాటలు, భజన కార్యక్రమం నిర్వహింస్తున్న స్థానికులు కంట పడ్డాయి. దీంతో ఈ విషయం వెలుగులోకి వచ్చిందని స్థానికులు పేర్కొంటున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించాగా. పోలీసులు వచ్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చుట్టుపక్కల దొంగల కోసం వెతికినా ఆచూకీ లభించలేదని, కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నామని అధికారులు తెలిపారు.ఇప్పటికే పోలీసులు దొంగతనాలకు అడ్డు కట్ట వేసి రైతులకు భరోసా కల్పించాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయం పై ఎస్ఐ బిట్ల పెర్సెస్ ను ఆదివారం నవతెలంగాణ వివరణ కోరగా శనివారం రాత్రి వెంటనే తమ సిబ్బంది సంఘటనా స్థలానికి వెళ్లారని, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నమన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందొద్దని భరోసా ఇచ్చారు.

# బీసీలపై రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారు. జోగు రామన్న ఫైర్




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జోగు రామన్న

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేసేంతవరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని, బీసీలకు అనేక హామీలు ఇచ్చిన ప్రభుత్వం వాటిని నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయిందని మాజీ మంత్రి, బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న మండిపడ్డారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని ప్రభుత్వ విధానాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంకెన్ని రోజులు బీసీలను మోసం చేస్తారని ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం కేంద్రం ఆధీనంలో ఉందంటూ చేతులు దులుపుకోవడం సరికాదని, అధికారంలోకి వచ్చిన ఆరు నెలలలోపు బిల్లుకు చట్టబద్ధత తెస్తామని ఇచ్చిన హామీని గుర్తు చేశారు. ప్రతి ఏటా బీసీలకు ఇరవై వేల కోట్ల నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారని, దీనికి కేంద్ర ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేకపోయినా ఎందుకు అమలు చేయడం లేదన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే పేరుతో చట్టబద్ధత కలిగిన బీసీ సబ్ ప్లాన్, పది లక్షల వరకు ఎటువంటి పూచీకత్తు లేకుండా రుణాలు, విద్యార్థులకు వందకు వంద శాతం ఫీజు రీ ఎంబర్స్మెంట్, చేతి వృత్తులతో జీవనోపాధి పొందుతున్న వారికి పథకాలు వంటి అనేక హామీలను ప్రభుత్వం అమలు చేయకుండా బీసీలపై రేవంత్ రెడ్డి కుట్ర చేయడం త్వరలో బీసీ సంఘాలతో గట్టి గుణపాఠం చెప్తామని హెచ్చరించారు..

# రైతు బీమా నమోదు చేసుకోండి : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి .2025 – 26 సంవత్సరానికి అర్హులైన కొత్త రైతులు రైతు బీమా పథకంలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతుల మునుపటి డేటాను ఈ నెల 12లోపు అధికారులు పునరుద్ధరిస్తారని, కొత్త నమోదు గడువు 13తో ముగుస్తుందని తెలిపారు. ఇట్టి విషయాన్ని రైతులు గమనించి, గడువులోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# అపర భగీరథుడికి కృతజ్ఞతభివందనాలు



ఎమ్మెల్యే రామారావు పటేల్ను సన్మానిస్తున్న సిరాల గ్రామస్తులు

నిర్మల్ జిల్లా ముధోల్ ఆగస్టు 10 అమృత్ తెలంగాణ ముధోల్ నియోజకవర్గ ప్రజలకు సాగునీరు అందించడమే ధ్యేయంగా ముధోల్ అపర భగీరథుడులా ముందుకు సాగుతున్న గౌరవ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ కులి కృతజ్ఞతాభి వందనాలు తెలియజేస్తున్నాం.. గత పాలకుల నిర్లక్ష్య వైఖరి వల్ల మూలనపడ్డ సిరాల ప్రాజెక్టు కు అనుకున్నట్లే పూర్వ వైభవం తెప్పిస్తున్నారు. ప్రభుత్వాన్ని మెప్పించి,ఒప్పించి 9 కోట్ల రూపాయలు నిధులతో సిరాల ప్రాజెక్ట్ ను పూర్తి చేసి, ప్రధాన కాలువ ను బాగుచేయించడని ఇలే గాం, దేగాం, గ్రామాల ప్రజలు కోరితే వెనువెంటనే కాలువ పూడికతీత పనులు చేయిస్తు... రైతుల కోసం కృషి చేస్తున్న

# ఆపదలో ఆదుకునే అపద్బాంధవుడు భోస్లే మోహన్ రావ్ పటేల్

గూడు కోల్పోయిన శాంతా బాయి కుటుంబానికి అండగా ప్రజా ట్రస్ట్..

శాంతా బాయి కుటుంబానికి తక్షణ సహాయం కింద ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర సారుకులు కొంత నగదు అందజేత

ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో తాత్కాలికంగా ఉండడానికి ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ





శాంతాబాయి కుటుంబాన్ని కలిసిన మోహన్ రావ్ పటేల్

నిర్మల్ జిల్లా ముధోల్ కుబీర్ ఆగస్టు 10 అమృత్ తెలంగాణ కుబీర్ మండలంలోని హనుమాన్ చాత గ్రామానికి చెందినశాంతాబాయి,ఇల్లు గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు షాట్ సర్క్యూట్ తో ఇల్లు పూర్తిగా దగ్ధం కావడం జరిగింది మరియు ఇంటి లోపల ఉన్న నిత్యావసర సరుకులు, ఇంటిలోని వస్తువులు బంగారం నగదు పూర్తిగా దగ్ధం అయ్యి కుటుంబం రోడ్డున పడటం తో ఈ విషయం వివిధ మాధ్యమాల ద్వారా మరియు మండల నాయకుల ద్వారా మరియు చాత గ్రామస్థుల ద్వారా సమాచారం తెలుసుకున్న ప్రజా ట్రస్ట్ చైర్మెన్ భోస్లే మోహన్ రావు పటేల్ బాధిత శాంతా బాయి కుటుం బీకులను పరామర్శించారు జరిగిన ఘటన పరిశీలించారు. బాధిత కుటుంబానికి అండగా ఉండాలనే ఉద్యేశంతో ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో నగదుతో పాటు నిత్యవసర సరుకులు ఉ ఒడడానికి ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది

# సీఎం సహాయనిది చెక్కు పంపిణీ...

## .... తన చేతుల మీదుగా అందించిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి.విఠల్ రెడ్డి,



నిర్మల్ జిల్లా బైంసా ఆగస్టు 10 అమృత్ తెలంగాణ మాజీ ఎమ్మెల్యే దేగం తన నివాసంలో కు0టాల మండలంలోని దౌనెల్లి గ్రామానికి చెందిన పిరజీ అనే లబ్ధిదారునికి సుమారు 35వేల రూపాయల సీఎం సహాయనిధి చెక్కును అందించడం జరిగింది. చెక్కు మంజూరు చేసి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మన నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ముధోల్ మాజీ జి. విఠల్ రెడ్డి, కి బాధితుడు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ



సీఎం సాయనిది చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

సర్పంచులు హైమాద్, శ్రావణ్,సుదర్శన్, లక్ష్మణ్, అర్జున్, మరియు తదితరులు ఉన్నారు.

# ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి బిజెపి కార్యకర్తలు కృషి చేయాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు



రిబ్బన్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్



పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ నూతన సాత్నాల మండల కేంద్రంలో బీజేపీ కార్యాలయాన్ని ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు ఆయన సమక్షంలో బిజెపిలో చేరారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ .. బీజేపీ కార్యకర్తలకు వేదికగా నూతనంగా ఏర్పడిన మండలంలో కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఎలా ఆదరించారు అలాగే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూడా పార్టీని ఆదరించాలని కోరారు. కార్యకర్తలు కూడా నిత్యం ప్రజల్లో ఉ ంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కార దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కరుణాకర్ రెడ్డి అశోక్ రెడ్డి అస్తక్ సుభాష్. పోతారాజు రమేష్. సురేష్. పంద్ర రాము. రాథోడ్ రోహిదాస్. కుంచాల మహేందర్. సంతోష్.దొడ అశోక్. తిరుపతి. రేణుక బాయి. అంబరావ్. వెంకటి. రాము. సంతోష్. వసంత్. సురేష్ తదితరులు పాల్గొన్నారు

# డి వి ఎం సి మెంబర్ గా ఐండ్ల శశికాంత్ కు సన్మానం




సమావేశంలో మాట్లాడుతున్న డివిఎంసి మెంబర్ శశికాంత్




డివిఎంసి మెంబర్ సన్మానిస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ ఇచ్చోడ మండల కేంద్రంలోని మాల సంక్షేమ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో ఇటీవల జిల్లా అధికారుల చే నియమితులైన డి వి సి ఎం మెంబర్ శశికాంత్ ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అధితులుగా అంబేద్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు అల్లూరి భూమన్న హాజరైనార డి వి ఎం సి మెంబర్ ఐండ్ల శశికాంత్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీల పైన జరుగుతున్న అన్యాలను అక్రమాల తీసుకురావాలని కోరారు. అంబేద్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అల్లూరీ భూమన్న మాట్లాడుతూ గతంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వారి మేనిఫెస్టోలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో 5 లక్షలకు బదులుగ ఎస్సీ ఎస్టీలకు లకు కు 6 లక్షలు ఇస్తామని చెప్పడం జరిగింది. ఎస్సీ ఎస్టీలో అత్యంత పేదలు ఉంటారు కాబట్టి వాళ్లకి 5 లక్షలు ఇల్లు కట్టడం ఇబ్బంది అవుతున్న సందర్భంగా వాళ్ళకి 6 లక్షలు ఇవ్వాలని చెప్పేసి అంబేద్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి జిల్లా పక్షాన డిమాండ్ చేస్తూ ఇప్పటికే మంజూరైన ఎస్సీ ఎస్టీలకు మంజూరైన ఇళ్లకు ఆరు లక్షల తక్షణమే ఇవ్వాలని కోరారు అలాగే జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లబ్ధి పొందినటువంటి భూములను అన్య క్రాంతులకి గురై ఎస్సీ ఎస్టీ భూములను లేవట్లుగా మార్చి కబ్జాలు చేసి ఎస్సీ ఎస్టీలను మభ్యపెట్టి అక్రమంగా భూముల్ని లాక్కుంటున్నారు నిజమైన లబ్ధిదారులకు చెందాలని జిల్లా అధికారులను కోరడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ పెద్దలు బాపు రాజేశ్వర్ రమేష్ రాకేష్ విట్టల్ క్రాంతి కుమార్ మరియు సంజీవ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఏడుగురు పేకట రాయుళ్ల అరెస్ట్


అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు. 7 మొబైల్ ఫోన్లు, రూ 13,050/- నగదు స్వాధీనం. ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్ నిందితుల వివరాలు. పిన్నమవార్ శ్రీనివాస్, కుత్రేకర్ రాకేష్, నాంపల్లి సంతోష్ కుమార్, సైడ్ ఖలీద్ అలీ, కావకే రవీందర్, కుత్రేకర్ ఈస్వార్ దాస్ పిన్నమవార్ సంతోష్ పట్టణంలోని పర్కోట, చెరువు కట్ట ప్రాంతంలో విశ్వసనీయ సమాచార మేరకు దాడి ఏడుగురిపై కేసు నమోదు.

# ఒకే బైక్‌పై నలుగురు - ప్రమాదానికి ఆహ్వానం!





మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఆగస్టు 10 మెట్ పల్లి పట్టణంలో నియమాలను లెక్కచేయకుండా రోడ్లపై ప్రయాణం చేసే వారివల్ల ప్రాణాలు పోనుపోతున్న సంఘటనలు పెరుగుతున్నాయి. తాజాగా, స్థానిక పట్టణంలో ఒకే బైక్‌పై నలుగురు ప్రయాణిస్తున్న దృశ్యం కెమెరాలో బంధితమైంది. బైక్‌పై హెల్మెట్ లేకుండా, పిల్లలు, మహిళలు కూర్చుని ప్రయాణించడం రోడ్డు భద్రతా నియమాలకు విరుద్ధం మాత్రమే కాకుండా ప్రాణాలకు ముప్పు. ఇలాంటి నిర్లక్ష్యపు ప్రయాణం వల్ల చిన్న తప్పిదం కూడా పెద్ద ప్రమాదానికి దారితీస్తుంది. ట్రాఫిక్ పోలీసులు ప్రజలను మళ్లీ మళ్లీ హెచ్చరిస్తున్నా, కొందరు మాత్రం ఈ సూచనలను విస్మరిస్తున్నారు. రోడ్లపై మీ భద్రత మీ చేతుల్లోనే ఉంటుంది. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, హెల్మెట్ ధరించడం అలవాటు చేసుకోవాలి. జీవితం విలువైనది - జాగ్రత్తే ప్రాణరక్షకుడు! అని కొంత మంది జాగ్రత్త పడినప్పటికీ చాలా మంది నిర్లక్ష్యం తో వ్యవహరిస్తున్నారు ఇలాంటి వారి వల్ల వారికే కాకుండా ఎదుటివారికి కూడా ప్రమాదం వాటిల్లే అవకాశాలు లేకపోలేదు,




డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరికీ ట్రాఫిక్ పోలీసుల విన్నపం.

ఈ భూమిపై మరో జన్మ పొందటానికి తల్లి గర్భంలో 9 నెలలు వేచి చూడాలి. నడవడానికి 2 సంవత్సరాలు. స్కూల్ కి వెళ్ళడానికి 3 సంవత్సరాలు, ఓటు హక్కు కై 18 సంవత్సరాలు, ఉద్యోగం కోసం 25 సంవత్సరాలు, పెళ్ళికోసం 25నుండి 30 సంవత్సరాలు ఇలా ఎన్నో సందర్భాలలో (వెయిట్) వేచి ఉంటాము.

కానీ...ఓవర్ టేక్ చేసే సమయంలో వాహనాలు నడుపుతున్నపుడు, 30 సెకన్లు కూడా ఆగలేక పోతున్నాము. హెల్మెట్ పెట్టుకోకుండా వేగంగా ప్రయాణం చేస్తున్నారు,ఒకే బైక్ పై నలుగురు ప్రయాణం చేస్తున్నారు తర్వాత తప్పిపోయి ఏమన్నా యాక్సిడెంట్ అయితే హాస్పిటల్ లో గంటలు, రోజులు, వారాలు, నెలలు, అవసరమైతే సంవత్సరాలు కూడా కోలుకోలేని పరిస్థితి కొన్ని సెకన్ల గడబిడ ఎంత భయంకరమైన పరిణామాలు ఎదుర్కొంటున్నారో ఆలోచించండి ముందు వెళ్ళేవారు వెళ్ళనీ, వెనకాల హాయిగా వెళ్ళిపో, దయచేసి సరైన వేగం, సరైన దిశలో ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ హెల్మెట్ వాడుతూ వాహనాలు నియంత్రణలో ఉంచుకొని నడపండి. మరియు సురక్షితంగా మీ గమ్యాన్ని చేరుకోండి. మీ కోసం, మీ యొక్క కుటుంబ సభ్యులు, పిల్లలు మీ ఇంటి వద్ద ఎదురు చూస్తుంటారని మరవకండి, జాగ్రత్తగా వెళ్ళండి అని ట్రాఫిక్ పోలీసులు కోరుకుంటున్నారు.

# చత్తీస్గఢ్ రాష్ట్రంలో జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీ రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : చత్తీస్గఢ్ రాష్ట్రంలోని డోంగర్ గావ్ గ్రామం లో రాజ్ గోండ్ సేవ సమితి ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు మాజీ ఎంపీ, రాజ్ గొండ్ సేవ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు ముఖ్య అతిగా పాల్గొన్నారు. ముందుగా సభ చేరుకున్న వీరికి చత్తీస్గఢ్ రాష్ట్ర రాజ్ గోండ్ సేవ సమితి నాయకులు అభిమానూలు ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం రాజ్ గోండ్ సేవ సమితి జెండా ను ఆవిష్కరణ చేసి కార్యక్రమన్ని ప్రారంభించారు. కార్యక్రమం లో ఆదివాసీ కళాబృందలు చేసిన నృత్యలు ఆదివాసీ డోలు వాయిద్యాల ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా సోయం బాపూరావు మాట్లాడుతూ జాతి కోసం పోరాటం చేసిన వీరుల త్యాగాలను చూసి ఐక్యరాజ్యసమితి ఆదివాసి దినోత్సవంను గుర్తించిందన్నారు. జాతికి ఎవరు అన్యాయం చేస్తున్నారు చర్చించి మాట్లాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలు ఏవైతే ఉన్నాయో వాటిని ఆదివాసి ప్రజలకు తెలియచెప్పేందుకు కూడా ప్రపంచ ఆదివాసి దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికి కూడా ఆదివాసులపై, ఫారెస్ట్ అధికారులు దాడులు కొనసాగుతున్నాయని అన్నారు. ఆదివాసులపై దాడులను ఫారెస్ట్ అధికారులు మానకుంటే జాతీయ స్థాయిలో ఫారెస్ట్ అధికారులపై కేసులు పెట్టిస్తామన్నారు. ఇకపై ఆదివాసుల సమస్యలపై రాజ్ గోండ్ సేవాసమితి పోరాడుతుందన్నారు. దేశ వ్యాప్తంగా ఆదివాసీలు ఏకమై తమకు రావాల్సిన హక్కులపై పోరాడాలని సూచించారు. సమావేశంలో రాజ్ గోండ్ సేవ సమితి జాతీయ నాయకులు సిడం అర్జు, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు సేద్మకి ఆనంద్ రావు ఆ రాష్ట్ర నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన నే ఆయుధం – జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

అభివృద్ధి చెందిన సమాజంలో సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తత తప్పనిసరి.
తెలియని వారికి ఓటిపి లు తెలియజేయవద్దు.
తెలియని లింకులు, అప్లికేషన్లు మొబైల్స్ నందు వినియోగించ వద్దు
సోషల్ మీడియా ద్వారా ప్రకటనలతో అప్రమత్తంగా ఉండాలి.
సైబర్ మోసాలపై బాధితులు వెంటనే 1930 లేదా www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలి.
సైబర్ నేరాలలో గోల్డెన్ హవర్ ముఖ్యమైనది.
ఈవారం జిల్లాలో 21 సైబర్ క్రైమ్ ఫిర్యాదులు నమోదు.




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ సైబర్ నేరాల పట్ల అవగాహన మరియు అప్రమత్తత నే ఆయుధంగా వ్యవహరిస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పేర్కొన్నారు. ప్రస్తుత సమాజం అభివృద్ధి చెందినది డిజిటల్ ట్రాన్సాక్షన్స్ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందినది దానికి తగ్గట్టుగా ప్రజలు నూతన సాంకేతిక పరిజ్ఞానం పనిచేసే విధానాన్ని నేర్చుకొని వినియోగించే పద్ధతులను తెలుసుకోవాలని తెలిపారు. అనవసరంగా తెలియని వారికి ఓటిపి నంబర్లు తెలియజేయకూడదని సూచించారు. ముఖ్యంగా వాట్సాప్ ల నందు సోషల్ మీడియా నందు తెలియని లింకులను మొబైల్ అప్లికేషన్లను మొబైల్ ఫోన్లలో డౌన్లోడ్ చేసుకోకుండా ఉండాలని సూచించారు. సైబర్ క్రైమ్ జరిగి మోసపోయామని గ్రహించిన వెంటనే గంట వ్యవధిలో జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 లేదా www.cybercrime.gov.in వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయాలని సూచించారు. గోల్డెన్ హవర్ అనగా గంటలోపు ఫిర్యాదు చేస్తే బాధితులు పోగొట్టుకున్నటువంటి డబ్బులను ఎక్కువ శాతం డబ్బులను తిరిగి రాబట్టే అవకాశం ఉన్నందున గంటలోపు ఫిర్యాదు చేయాలని సూచించారు. ముఖ్యంగా సైబర్ నందు ప్రస్తుతం ఆదిలాబాద్ జిల్లాలో చలామణి అవుతున్న నేరాలు సోషల్ మీడియా లో బిజినెస్ ఆఫర్లు అంటూ, సోషల్ మీడియాలో స్టాక్ మార్కెట్ ఫ్రాడ్లు, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలి అనే ఆలోచనతో యువత మోసపోవడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగ యువతనే లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరగాళ్లు ఆన్లైన్లో వర్క్ ఫ్రం హోం అంటూ నూతన పద్ధతులను వినియోగిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. అప్రమత్తతతో ఉ ంటూ కష్టపడి చదివి ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలను సంపాదించి లేదా ఆధునిక పద్ధతిలో వ్యాపారం, వ్యవసాయం నిర్వహిస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలిపారు.

ఈవారం ఆదిలాబాద్ జిల్లాలో నమోదైన పలు కేసుల వివరాలు.

ఆదిలాబాద్ టూ టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్ కు చెందిన యువకుని ఇన్స్టాగ్రామ్ నందు బిజినెస్ మరియు ఇన్వెస్ట్మెంట్ పేరుతో విడుదలవారీగా ఒక లక్ష 15 వేల రూపాయలను మోసం చేసిన ఫిర్యాదు అందింది.

భీంపూర్ మండలంలోని ఒక వ్యక్తికి తెలియని అప్లికేషన్లను డౌన్లోడ్ చేసుకోవడం వల్ల వాట్సప్ నందు సైబర్ నేరగాళ్లు హ్యాకింగ్ చేసి తన మిత్రులకు డబ్బులు అవసరం ఉందంటూ ఎరవేసి మోసం చేసిన ఘటనలో 15000 మోసపోయిన బాధితుడు ఫిర్యాదు చేయడం జరిగింది.

ఆదిలాబాద్ టు టౌన్ పరిధిలోని ఒక బాధితునికి ఆన్లైన్ షాపింగ్ అప్లికేషన్ మీ షో నందు వ్యాపారం అంటూ తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని ఎరచూపి 62000 మోసం చేయడం జరిగిందని ఫిర్యాదు చేయడం జరిగింది.

ఆదిలాబాద్ రూరల్ మండలంలోని ఒక బాధితునికి వాట్సాప్ నందు తెలియని లింకులు అప్లికేషన్లను డౌన్లోడ్ చేసుకోవడం వల్ల మొబైల్ ఫోన్ కు బాధితునికి సంబంధించిన ఫోటోలను మార్ఫింగ్ చేసి బెదిరించడం తో ఫిర్యాదు చేయడం జరిగింది.

బోథ్ నందు ఒక యువకునికి లోన్ అప్లికేషన్ ద్వారా తక్కువ సమయంలో లోన్ ప్రాసెస్ చేసి తక్కువ ఇంట్రెస్ట్ తో లోనూ అందజేస్తామని మోసం చేసి బాధితుని వద్ద నుండి 26750 రూపాయలను తస్కరించడం జరిగింది.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యు నో అప్లికేషన్ అప్డేట్ అని చెప్పి వాట్సాప్ లో మెసేజ్ ను డౌన్లోడ్ చేసుకోవడం ద్వారా మొబైల్ ఫోన్ సైబర్ నేరా చేతిలోకి వెళ్లి దాదాపు 50 వేల రూపాయలను మోసపోవడం జరిగింది.

# అదిలాబాద్ జిల్లాలో విద్యా సంస్థలలో జరిగిన అసభ్య ప్రవర్తన సంఘటనలపై తీసుకున్న చర్యలు జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి అదిలాబాద్ జిల్లాలో రెండు విద్యా సంస్థలలో చోటుచేసుకున్న బాలలపై అసభ్య ప్రవర్తనలకు సంబంధించి జిల్లా పాలన యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకుంది.

సంఘటనలు:

1 తంసి మండలంలోని జెడ్పీ హైస్కూల్‌లో ఒక ఉపాధ్యాయుడు విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు సమాచారం అందిన నేపథ్యంలో, అతనిపై POCSO చట్టం కింద కేసు నమోదు చేసి FIR నమోదు చేయబడింది.

2. అదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్‌లోని ఒక కోచ్ విద్యార్థిపై అసభ్యంగా ప్రవర్తించాడని బాధిత విద్యార్థి తల్లి ఫిర్యాదు చేసింది. విచారణ అనంతరం, ఆ కోచ్‌పై కూడా POCSO చట్టం ప్రకారం కేసు నమోదు చేయబడి FIR దాఖలైంది

చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (CWC) స్పోర్ట్స్ స్కూల్ ఘటన పై విచారణ జరిపి టెర్మినేట్ చేయాల్సింది గా ఆదేశాలు జారీ చేయడం జరిగింది మరియు తాంసి పాఠశాల ఉపాధ్యాడు పై శాఖ పర మైన చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది.

తీసుకున్న చర్యలు:

తంసి స్కూల్ ఉపాధ్యాయుడిని తాత్కాలికంగా సస్పెండ్ చేశారు.

స్పోర్ట్స్ స్కూల్ కోచ్‌ను ఉద్యోగం నుండి తొలగించారు

ఉపాధ్యాయులు పాటించవలసిన ప్రవర్తనా నియమాలు (POCSO చట్టం ప్రకారం):

1. వృత్తిపరమైన హద్దులు:

అవసరం లేని శారీరక స్పర్శ చేయరాదు.

వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దు (ఫోన్ నంబర్, సోషల్ మీడియా లింకులు).


2. పారదర్శక వ్యవహారం:

పిల్లలతో ఒంటరిగా మూసివేసిన గదిలో ఉండకూడదు.

పాఠశాల ఆమోదించిన కమ్యూనికేషన్ మార్గాలకే పరిమితంగా ఉండాలి.

3. గౌరవప్రదమైన భాష:

అసభ్య వ్యాఖ్యలు, లైంగిక జోకులు, హావభావాలు వాడరాదు.



జిల్లా పాలన అధికారి అదిలాబాద్

దుస్తులు, శరీరం గురించి వ్యాఖ్యానించరాదు.

4. లింగసామ్య ప్రవర్తన:

విద్యార్థుల వ్యక్తిగత, సాంస్కృతిక పరిమితులకు గౌరవం ఇవ్వాలి.

5. సురక్షిత ఫిర్యాదు వాతావరణం:

విద్యార్థులు భయపడకుండా ఫిర్యాదు చేయగల వాతావరణం కల్పించాలి.

అన్ని ఫిర్యాదులను నిష్పక్షపాతంగా పరిశీలించి, అవసరమైతే POCSO కమిటీకి నివేదించాలి.

6. పాఠశాల వెలుపల జాగ్రత్తలు:

విద్యార్థుల ఫోటోలు/వీడియోలు వ్యక్తిగత మొబైల్‌లో భద్రపరచరాదు.

7. అవగాహన / శిక్షణ:

ఉపాధ్యాయులు తప్పనిసరిగా POCSO చట్టంపై శిక్షణ పొందాలి.

ఫిర్యాదు చేయకపోవడం కూడా చట్టరీత్యా శిక్షార్హం కావచ్చు నని కలెక్టర్ తెలిపారు.

# ముధోల్‌లో పశువుల చోరి కేసును ఛేదించిన పోలీసులు

ముధోల్: అమృత్ తెలంగాణ: నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో గత వారం క్రితం హంగిర్గా బోజన్న అనే రైతుకు చెందిన పశువులు గుర్తు తెలియని దొంగలు చోరికి పాల్పడిన కేసులో ఒక్కరిని అరెస్టు చేసిన్నట్లు భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ తెలిపారు. ముధోల్ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అడిషనల్ ఎస్పీ విలేకరులకు వివరాలు వెల్లడించారు.

జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు ఈ కేసులో ముధోల్ సిఐ మల్లేష్, భైంసా టౌన్ సిఐ గోపినాద్,భైంసా రూరల్ సిఐ నైలు, ముధోల్ ,తానుర్ ఎస్ఐలు బిట్ల పెర్సిస్, జుబేర్ , ఆధ్వర్యంలో ప్రత్యేక టీం ద్వారా.. మహారాష్ట్రతో పాటు, ఆయా రాష్ట్రాల్లో నిందితుల కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. ఈ కేసులో మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందిన మహ్మద్ ఫైజాన్‌ను అరెస్టు చేసినట్టు చెప్పారు. ఈ కేసులో మరో ఆరుగురు నిందితులు పరారులో ఉన్నారని, వారి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

పశువులు దొంగతనానికి ముధోల్‌కు దొంగలు వచ్చినపుడు నిందితుల వాహనం సీసీ కెమెరాలో కనిపించడంతో ఐటి కోర్, సిసిఎస్ పోలీసుల సాయంతో సాంకేతిక ఆధారాలతో ఈ కేసును చేధించామన్నారు. సీసీ కెమెరాలో కనిపించిన వాహనాన్ని నాందేడ్ గ్యారేజీలో గుర్తించామని తెలిపారు. వెంటనే వాహనాన్ని స్వాధీనం చేసుకుని,నిందితుడిని అరెస్టు చేశామని అధికారులు తెలిపారు. ఈ పశువుల దొంగతనం ముఠా ముందుగా వాహనాల్లో సీట్లను తొలగించి ఆరుబయట ఉన్న పశువులకు మత్తు ఇంజిక్షన్ ఇచ్చి, దొంగలిస్తున్నారని తెలిపారు.




దొంగలించిన పశువులను తెలంగాణ సరిహద్దుల్లో పశువుల మాంసాన్ని తీసుకెళ్లి, కళేబరాలను వదిలి వెళుతున్నారని తెలిపారు. మహారాష్ట్రలో పశు మాంసం బందు ఉండటంతోపాటు, డిమాండ్ ఉండటంతో ఈ దొంగతనాలు జరుగుతున్నాయని అడిషనల్ ఎస్పీ పేర్కొన్నారు. అనుమతి లేకుండా వాహనం లో సీట్లను తొలగిస్తే మోటర్ వెహికల్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు .

ఇప్పటికే భైంసాలో రెండు వాహనలను స్వాధీనం చేసుకున్నామన్నారు. వాహనాల పై ప్రత్యేక దృష్టిసారించాలని జిల్లా మోటార్ వెహికల్ అధికారికి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. పోలీసుల పెట్రోలింగ్ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో భైంసా రూరల్ సీఐ నైలు, ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ పాల్గొన్నారు.

# ముధోల్ లో ఘనంగా శివశంకర్ జయంతి



ముధోల్ :అమృత్ తెలంగాణ: నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో బిసి రిజర్వేషన్ల ప్రధాత, మాజీ గవర్నర్, మాజీ కేంద్ర మంత్రి వర్యులు, న్యాయ కోవిధులు, జెస్టిస్ పుంజాల శివ శంకర్ సార్ గారి 96వ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముధోల్ లో ని గాంధీచౌక్ లో శివ శంకర్ సార్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారు చేసిన బిసి రిజర్వేషన్ల సాధనకై పోరాడి సాధించిన విజయాన్ని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముధోల్ నియోజకవర్గం మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు రోళ్ళ రమేశ్ , డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, బిసి సంఘం అధ్యక్షులు విఠల్ , ఉపాధ్యాక్షుడు పల్లె నాగేష్, మాజీ సర్పంచ్అనిల్, నాయకులు కోరి పోతన్న, గడ్డం సుభాష్, తాటివార్ రమేష్, లవన్ భాస్కర్, శంకర్, శ్రీనివాస్ గౌడ్, యాదవ్ , సాయిలు, ప్రసాద్, నర్సయ్య, లక్ష్మణ్, పోతన్న, గంగాధర్ ,భూమన్న, రాజు, రాకేష్ , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఢిల్లీలో చేపట్టిన ధర్నాతో దేశం యావత్తు తెలంగాణ వైపు చూసింది..

**బి.ఆర్.ఎస్ నేత కవితకు బీసీలపై చిత్తశుద్ధి ఉంటే కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావుతో కలిసి ఢిల్లీలో ధర్నా చేయాలి**

**బిజెపి పాలిత రాష్ట్రాల్లో బీసీ రిజర్వేషన్ల నుండి ముస్లింలను తొలగించాలని డిమాండ్ చేసే దమ్ము బండి సంజయ్ కి ఉందా..? - సత్తు మల్లేశం, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్**

అమృత్ తెలంగాణ కరీంనగర్ ప్రతినిధిఆగస్టు 10, డిసిసి కార్యాలయం కరీంనగర్ కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సత్తు మల్లేశం గారు మాట్లాడుతూ..మా నాయకుడు రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్రలో భాగంగా బడుగు బలహీన వర్గాల సమస్యలను ప్రత్యక్షంగా వీక్షించి ఆనాడు మీరు ఎంతో మీకంత అనే నినాదాలు తీసుకువచ్చి రాహుల్ గాంధీ గారి ఆలోచన మేరకు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ వేదికగా స్వాతంత్రానంతరం మొట్టమొదటిసారిగా మా ప్రియతమ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి నేతృత్వంలో 2024 నుండి 2025 సంవత్సర కాలంలో బీసీ కమిషన్ ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా కులగనున చేపట్టి విద్యా ఉపాధి ఉద్యోగ రంగాలలో అవకాశాలు కల్పించాలని, రాజకీయాలలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రెండు బిల్లులను అసెంబ్లీలో ఆమోదించి దానిని కేంద్ర ప్రభుత్వానికి ఆమోదం కొరకు పంపించడం జరిగింది.

మొన్నటి వరకు కూడా కేంద్ర ప్రభుత్వం ఆమోదించకపోతే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ఈనెల 6వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టడం జరిగింది ఉమ్మడి జిల్లాలో బీసీ వెల్ఫేర్ అండ్ ట్రాన్స్పోర్ట్ వెల్ఫేర్ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మరియు ఐటీ ఇండస్ట్రియల్ మినిస్టర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు ఎస్సీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నేతృత్వంలో కరీంనగర్ జిల్లా నుండి అందరూ ఎమ్మెల్యేలు కార్పొరేషన్ చైర్మన్లు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ కూడా ఆ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

ఆనాడు అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టిన రోజున బిజెపి, బిఆర్ఎస్ ఆమోదించి ఈనాడు కేంద్ర ప్రభుత్వానికి బిల్లును పంపించిన తర్వాత బీసీల పైన వారికి ఎంత ప్రేమ ఉందో ఈరోజు బయటపడింది, నేడు బీజేపీ పార్టీకి చెందిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరొక మంత్ర కిషన్ రెడ్డి బీసీ రిజర్వేషన్ల నుండి మైనారిటీలను తీసినట్లయితే మేము బిల్లు ఆమోదింప చేస్తామని అన్నారు. బిజెపి నేత నరేంద్ర మోడీ ప్రాతినిధ్యం వహిస్తున్న గుజరాత్ లో ఉత్తరప్రదేశ్ లో ఆర్ఎస్ఎస్ కేంద్ర కార్యాలయం అయిన మహారాష్ట్రలో బిజెపి ప్రభుత్వమే కదా అధికారంలో ఉంది ఆయా రాష్ట్రాల్లో బీసీ రిజర్వేషన్లలో ఉన్నటువంటి ముస్లింలను తీసేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ ముందు నరేంద్ర మోడీ డిమాండ్ చేయాలని అంతే కాకుండా మన పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో బిజెపి మిత్రపక్షమైన టిడిపి పార్టీకి చెందిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అక్కడ బీసీ రిజర్వేషన్లలో ఉన్న ముస్లింలను తొలగిస్తేనే మీతో మిత్రపక్షంలో కొనసాగుతామని మీరు వారిని డిమాండ్ చేయాలని కోరుతున్నాము. బండి సంజయ్ కుమార్ బీసీల పైన దళితుల పైన గాని ఏమాత్రం విశ్వాసం ప్రేమ ఉన్నట్లయితే, ఒక బిసి కాబట్టే కరీంనగర్ పార్లమెంట్ ప్రజలు నిన్ను రెండుసార్లు ఎంపీగా గెలిపించి అదేవిధంగా మంత్రి స్థాయి వరకు వెదిగే విధంగా ప్రోత్సహిస్తే మీకు ఏమాత్రం బీసీలపైన ప్రేమ ఉన్నా ఈ బీసీ బిల్లును ఆమోదింపజేసి నువ్వు ఈ బీసీల పైన కచ్చితంగా నీ వ్యక్తిత్వాన్ని నిరూపించుకోవాలని కోరుతున్నాను. అంతేకాకుండా డిసెంబర్ 2 రాజ్యసభలో ఆనాడు కేంద్ర హెూంశాఖ సహాయ




మంత్రి అయినటువంటి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలను దేశ ప్రజలు మరిచిపోలేదని, భారత రాజ్యాంగాన్ని నిర్మించే సమయంలో అంబేద్కర్ మహిళలకు సమాన హక్కులు కల్పించాలని ఒక ఆలోచన చేయడం జరిగింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రశ్నించడం మీవల్ల కాకపోతే మన రాష్ట్రానికి కేంద్రం నుండి వచ్చే నిధులను తీసుకురావాలని అందు గురించి ప్రయత్నం చేయాలని కోరుతున్నాము, భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతుల సంక్షేమం కోసం 56 వేల కోట్లు ఖర్చుపెట్టిన ఘనత ఈ ప్రజా పాలన ప్రభుత్వానిది. ఏ రాష్ట్రంలో లేని విధంగా మా ప్రభుత్వము పక్షాన రైతన్నలకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ ఇస్తున్నాము. 6 గ్యారంటీల హామీలతో ప్రజల ముందుకు వెళ్లిన మేము మేము చెప్పిన ఇచ్చిన మాట ప్రకారం ఆ అమలు చేస్తూ అద్భుతమైన పరిపాలన అందజేస్తున్నాము. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ప్రభుత్వం అద్భుతంగా పరిపాలన చేస్తుందని, సంక్షేమ పాలన విషయంలో భాగంగా ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా పేదలకు కడుపునిండా సన్న బియ్యం ఇస్తుందని బండి సంజయ్ గారు తమ ప్రభుత్వ నేతలకు గర్వంగా చెప్పాలని కోరుతున్నాము. కుల మత రాజకీయాలతో రాజకీయ ఒబ్బం గడుపుకోవాలని చూస్తే ప్రజలందరూ మీ యొక్క పనితీరును గమనిస్తున్నారు. బీసీల పట్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులది మరొక తీరు, ఆనాడు ప్రజాల సమస్యలపై ప్రభుత్వానికి విన్నవించేందుకు హైదరాబాదులో టిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా చేయకుండా ధర్నా చౌక్ ను ఎత్తివేసిన చరిత్ర టిఆర్ఎస్ పార్టీది. కానీ ఇప్పుడు ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం వారి పార్టీ ఉనికి కోసం మాత్రమే ప్రజలు ఛీ కొడుతూ చిరస్కరించినప్పటికీ అదే ధర్నా చౌక్ లో ధర్నా చేపడుతున్నారు, ఆ ధర్నా చౌక్ ను తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చిన వ్యక్తి మా నాయకులు రేవంత్ రెడ్డి ధర్నా చౌకు ఏర్పడిన తర్వాత ఈ టీఆర్ఎస్ నాయకులు పగలు రాత్రి తేడా లేకుండా అక్కడే ఉంటున్నారు.బిఆర్ఎస్ నేత ఎమ్మెల్సీ కవిత ఏమాత్రం బీసీలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఢిల్లీలో ధర్నా చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని మీరే కాకుండా మీ నాన్న కేసీఆర్ మీ బావ హరీష్ రావు గమీ అన్న కేటీఆర్ అందరిని ఒప్పించి ఢిల్లీకి తీసుకువెళ్లి జంతర్ మంతర్ వద్ద కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించి మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని మేము కవిత గారిని డిమాండ్ చేయడం జరుగుతుంది అని అన్నారు. సమావేశంలో నాయకులు ఏం డి తాజ్,భానోతు శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, అబ్దుల్ రెహమాన్, జెల్లోజి రాజు, గంగుల దిలీప్, అడపసాగర్,అమీర్... తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు..



భువనగిరి :అమృత్ తెలంగాణ: భువనగిరి ప్రగతి కోసం భావితరాల భవిష్యత్తు కోసం శ్రమించిన నాయకుడు, ప్రజా సేవకుడు భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు భువనగిరి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈరోజు భువనగిరి పట్టణం లోని స్వయంభు గణపతి గుడి లో పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రేడ్ మరియు పండ్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది అనంతరం బాబు జగ్జీవన్ రావు చౌరస్తాలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేయడం జరిగింది. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పట్టణ పార్టీ మరియు మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మాజీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు ,మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ , జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి కన్వీనర్ కొలుపులఅమరేందర్ , మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ ,మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు , పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి ,మాజీ జడ్పిటిసి బీరు మల్లయ్య,మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా అజీముద్దీన్ , నాయకులు ఇట్టబోయిన గోపాల్ గారు,ఎడ్ల సత్తి రెడ్డి గారు, సురపల్లి రమేష్ ,

కంచి మల్లయ్య , కుశంగల రాజు, కడారి వినోద్, బల్గురి మధుసూదన్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, తుమ్మల పాండు గారు, ఏక్బాల్ చౌదరి, తాడూరు బిక్షపతి, పుట్ట వీరేష్, ర్యాకల శ్రీనివాస్, కాలేరు లక్ష్మణ్, ఖాజం, నర్సింగరావు, ఇస్మాయిల్, ముజీబ్, సుభాష్, శివ,నాగు, సూరజ్ పాల్గొన్నారు.

భువనగిరి జిల్లా కేంద్రంలోని స్వయంభు గణపతి గుడి లో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి జన్మదినం సందర్భంగా పూజా కార్యక్రమం నిర్వహించిన అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రేడ్, పండ్ల పంపిణీ చేశారు. బాబు జగ్జీవన్ రావు చౌరస్తాలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలలో మాజీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ కొలుపుల అమరేందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,మాజీ జడ్పిటిసి బీరు మల్లయ్య, జక్క రాఘవేందర్ రెడ్డి, ర్యాకల శ్రీనివాస్, కంచి మల్లయ్య, బలుగూరి మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా అజీముద్దీన్, నాయకులు ఇట్టబోయిన గోపాల్,ఎడ్ల సత్తి రెడ్డి, సురపల్లి రమేష్, కంచి మల్లయ్య, కుశంగల రాజు, కడారి వినోద్, తుమ్మల పాండు, ఏక్బాల్ చౌదరి, తాడూరు బిక్షపతి, పుట్ట వీరేష్ లు పాల్గొన్నారు.


# కవ్వించి రెచ్చగొడుతున్న ఖిలాడీ గాళ్



మాస్ మహారాజా రవితేజ సరసన ఖిలాడీ చిత్రంలో నటించింది మీనాక్షి చౌదరి. తనదైన అందం నటనతో యువతరాన్ని మురిపించిన ఈ బ్యూటీ సోషల్ మీడియాల్లోను అంతే స్పీడ్ గా ఉంది. నిరంతరం ఈ అందాల భామ వరుస ఫోటోషూట్లను షేర్ చేస్తోంది. తాజాగా మరో హాట్ ఫోటోషూట్ మీనాక్షి సోషల్ మీడియాల్లో ప్రత్యక్షమైంది. మీనాక్షి ఈ ఫోటోగ్రాఫ్స్ లో టూ హాట్ గా కనిపిస్తోందంటూ బోయ్స్ కామెంట్లు చేస్తున్నారు. ఆమె అందానికి చలి జ్వరం ఖాయం! అంటూ ఫిదా అయిపోతున్నారు. మీనాక్షి తదుపరి హిట్ లో నటిస్తోంది. అలాగే కొలై అనే సినిమాలోను కథానాయికగా కనిపించనుంది. ఈ రెండు సినిమాల్లోను గ్లామర్ ఆవిష్కరణతో పాటు నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లో నటిస్తోందని సమాచారం. ప్రస్తుతం టాలీవుడ్ లో వరుస చిత్రాలకు సంతకాలు చేస్తోంది. ఇరుగు పొరుగు భాషల్లోను లక్ చెక్ చేసుకుంటోంది. ఇక స్కిన్ షోకి ఏమాత్రం అభ్యంతరం చెప్పని మీనాక్షి ఫోటోషూట్లలోను అస్సలు తగ్గడం లేదు. పెద్ద తెరపై పెదవి ముద్దులకు అభ్యంతరం చెప్పనని స్టేట్ మెంట్ ఇచ్చిన ఈ భామకు అవకాశాలిచ్చేందుకు మన దర్శకహీరోలకు ఆసక్తి పెరిగింది. డార్లింగ్ ప్రభాస్ సరసన సలార్ లో నటించే అవకాశం ఉందని కథనాలొచ్చినా ఎందుకనో ఆ ఛాన్స్ మిస్సయ్యింది. కానీ భవిష్యత్ లో అగ్ర నాయికగా ఎదిగేందుకు అవసరమైన అన్ని క్వాలిటీస్ ఈ అమ్మడిలో దండిగా ఉన్నాయని ట్రేడ్ విశ్లేషిస్తోంది. మోడల్ కం నటి మీనాక్షి అందాల పోటీ టైటిల్ హెూల్డర్. ఫెమినా మిస్ ఇండియా 2018 పోటీలో హర్యానా రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించింది. అక్కడ ఆమె మిస్ గ్రాండ్ ఇండియాగా కిరీటాన్ని పొందింది. చౌదరి మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ 2018లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. 1వ రన్నరప్ గా కిరీటాన్ని పొందింది. 2021లో తెలుగు చిత్రం ఇచ్చట వాహనములు నిలుపరాదు తో తెరంగేట్రం చేసింది. మొదటి సినిమాతోనే ఆకట్టుకున్న ఈ బ్యూటీకి అవకాశాల పరంగా కొదవేమీ లేదు. అయితే సెలక్టివ్ గా కెరీర్ ని ముందుకు నడిపిస్తోంది.

# చిరు-ఓదెల ప్రాజెక్ట్.. నాని కామెంట్స్ విన్నారా?

దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నేచురల్ స్టార్ నిర్మాతగా ఓ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నేచురల్ స్టార్ నిర్మాతగా ఓ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. ఇంకా సెట్స్ పైకి వెళ్లని ఆ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. అనౌన్స్మెంట్ తోనే చిరు- ఓదెల- నాని ప్రాజెక్ట్ పై ఫ్యాన్స్, ఆడియన్స్ వేరే లెవెల్ లో అంతా హెూప్స్ పెట్టుకున్నారనే చెప్పాలి. అయితే ఆ సినిమా ఎప్పుడు పట్టాలెక్కుతుందోనని అంతా వెయిట్ చేస్తున్నారు. సినిమా ఎలా ఉండనుం దోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మూవీ అప్డేట్స్ రావడం లేటు.. సోషల్ మీడియాలో అంతా వైరల్ చేస్తున్నారు. తాజాగా నాని.. తన అప్ కమింగ్ మూవీ హిట్-3 ప్రమోషన్స్ లో ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకున్నారు. విజయ్ దేవరకొండ ప్యారడైజ్ మూవీ తర్వాత చిరంజీవి ప్రాజెక్టు పనులు స్టార్ట్ అవుతాయని నాని తెలిపారు. ప్యారడైజ్ మూవీ షూటింగ్ మరికొద్ది రోజుల్లో మొదలవుతుందని చెప్పారు. మెగాస్టార్



సినిమాను 2027లో విడుదల చేస్తామని వెల్లడించారు. సినిమాకు సంబంధించిన అన్ని అప్డేట్స్ మరికొద్ది రోజుల్లో ఇస్తామని నేచురల్ స్టార్ పేర్కొన్నారు. సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యాక.. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు, టైటిల్ వంటి మరిన్ని అప్డేట్స్ ను తప్పకుండా ఇస్తామని అన్నారు. అదే సమయంలో తాను చిన్నప్పటి నుంచి సత్యం థియేటర్ వద్ద చిరంజీవి సినిమా పోస్టర్స్ పెరిగానని చెప్పారు. ఆయనంటే తనకు మాటల్లో చెప్పలేని అభిమానముందని వెల్లడించారు. అదే సమయంలో ఇప్పుడు మెగాస్టార్ సినిమాకు నిర్మాతకు వ్యవహరిస్తుంటే.. ఒక బయోపిక్ తీస్తున్న ఫీలింగ్ కలుగుతుందని నాని అన్నారు. ఎప్పుడూ ఆ మూవీ కోసమే ఆలోచిస్తున్నానంటూ చెప్పారు. ఫ్యాన్ బాయ్ మూమెంట్ కోసం ఈగర్లీ వెయిటింగ్ అని తెలిపారు. దీంతో నాని కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. అయితే చిరంజీవి-శ్రీకాంత్ మూవీ స్టార్ట్ కావడానికి ఇంకా చాలా సమయం పడుతుంది. వచ్చే ఏడాది షూటింగ్ మొదలు కావచ్చు. కానీ నాని మాత్రం ఆ ప్రాజెక్ట్ పై ఫుల్ ఫోకస్ పెట్టినట్లు క్లియర్ గా తెలుస్తోంది. ఎంతైనా ఫ్యాన్ కదా అందుకేనేమో. మరి ఆ సినిమా ఎప్పుడు మొదలవుతుందో.. ఎప్పుడు వస్తుందో.. ఎలా ఉంటుందో వేచి చూడాలి.

# అనుపమని పట్టించుకోరేంటి..? అదేంటి ఎందుకలా అంటే..

కెరీర్ మొదట్లోనే కుర్రాళ్ల హృదయాలను దోచేసిన ఈ ముద్దుగుమ్మ బొద్దుగా ఉంటే ఛాన్స్ లు రావట్లేదని సన్నగా మారింది అందాల అనుపమని టాలీవుడ్ లో పట్టించుకునే వారు కరువయ్యారు. అదేంటి ఎందుకలా అంటే.. కెరీర్ మొదట్లోనే కుర్రాళ్ల హృదయాలను దోచేసిన ఈ ముద్దుగుమ్మ బొద్దుగా ఉంటే ఛాన్స్ లు రావట్లేదని సన్నగా మారింది. అనుపమలోని ఈ మేకోవర్స్ కొంతమంది ఫ్యాన్స్ కి నచ్చినా కొంతమందికి మాత్రం రుచించలేదు. అయినా సరే ఒకసారి ఇష్టపడ్డాక తప్పదు కదా అనుకుంటూ ఆమెని అభిమానిస్తూ వచ్చారు. అదేంటో అందం అభినయం రెండు ఉన్నా కూడా అంపమకి లక్ కలిసి రాలేదు. తెలుగులో సినిమాలు చేసినా కూడా స్టార్ స్టేటస్ అందుకోలేదు. కెరీర్ లో సినిమాలు పడుతున్నా కొద్దీ స్టార్ హీరోలతో నటించే ఛాన్స్ అందుకోవాలి. కానీ అమ్మడి గ్రాఫ్ పడిపోతూ యువ హీరోలతో నటించే పరిస్థితి వచ్చింది. అఫ్కోర్స్ ఆ సినిమాలు కూడా పాపులారిటీ తెచ్చే ఛాన్స్ ఉంటుంది. కానీ అనుపమ మాత్రం ఆశించిన స్థాయిలో క్రేజ్ తెచ్చుకోలేదు. లాస్ట్ ఇయర్ తెలుగులో ఈగల్, టిల్లు స్క్వేర్ సినిమాలు చేసింది అమ్మడు. టిల్లు స్క్వేర్ సూపర్ హిట్ పడినా కూడా అమ్మడికి తర్వాత పెద్దగా ఛాన్స్ లు రాలేదు. ప్రస్తుతం అమ్మడు పరదా సినిమా చేస్తుంది. ఆ సినిమా టీజర్ తో ఆడియన్స్ లో ఆసక్తి కలిగేలా చేశారు. ఇక



మరోపక్క కోలీవుడ్ స్టార్ చియాన్ విక్రమ్ తనయుడు ధృవ్ తో బిసన్ అనే సినిమా చేస్తుంది అమ్మడు. లాక్ డౌన్ అనే సినిమా కూడా చేస్తుంది అనుపమ. మలయాళంలో కూడా పెట్ డిటెక్టివ్ సినిమా చేస్తుంది అనుపమ. దానితో పాటు జె.ఎస్.కె ట్రూత్ షల్ ఆల్వేస్ అనే సినిమా చేస్తుంది. తమిళ, మళయాళ భాషల్లో పర్వాలేదు కానీ తెలుగులో మాత్రం అనుపమని పట్టించుకోవట్లేదు. రీసెంట్ గా డ్రాగన్ సినిమాతో తమిళంతో పాటు తెలుగులో కూడా సక్సెస్ అందుకుంది అనుపమ పరమేశ్వరన్. ఐతే టాలీవుడ్ లో అమ్మడికి ఛాన్స్ లు రాకపోవడానికి కారణం ఏంటన్నది తెలియట్లేదు. ఏది ఏమైనా అనుపమ విషయంలో తెలుగు మేకర్స్ ఏం ఆలోచిస్తున్నారు

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# దిశ స్టైలిష్ లుక్ ఎలివేషన్ సో హాట్!



దిశా పటానీ టెంప్టింగ్ ఫోజుల గురించి చెప్పాల్సిన పనిలేదు. యువతలో నిత్యం అమ్మడి హాట్ ఫోజులు హాట్ టాపిక్. డిజైనర్ సహా అల్ట్రా మోడ్రన్ బ్యూటీగానూ అమ్మడు అగ్గి రాజేస్తుంది. ఇటీవలే మిర్రర్ సెల్ఫీలో బ్యూటీ ఓ రేంజ్ లో సెగలు పుట్టించింది. తాజాగా అమ్మడి న్యూ లుక్ ఒకటి నెట్టంట కుర్రాళ్లలో గుబులు రేపుతుంది. స్టైలిష్ బ్రాండెడ్ జీన్స్ పై బ్లాక్ కలర్ స్కిన్ టైట్ వేర్ లో అగ్గిరాస్తుంది. చినుగుల జీన్స్ చుట్టూ గోల్డ్ కలర్ చైన్ న్యూవేర్ ని మరింత ఫోకస్డ్ గా ఎలివేట్ చేస్తోంది. అమ్మడి స్కిన్ టోన్ ని టాప్ మరింత ఆకర్షణీయంగా మలిచింది. అమ్మడి క్లీవేజ్ అందాలు.. ఆ నడుం ఒంపు సొంపులు కుర్రాళ్లకి కునుకు లేకుండా చేస్తున్నాయి. రెండు చేతులు పైకెత్తి..ఆ నడుముని కాస్త 45 డిగ్రీలు బెండు చేసిన ఫోజు వావ్ అనిపించలే. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. దిశ అభిమానులు ఆ అందాన్నితనవి తీరా చూసి ఆస్వాదిస్తున్నారు. ఇక కామెంట్ల వర్షానికైతే కొదవలేదు. ఎవరి స్టైల్లో వారు చెలరేగుతున్నారు. ఇక అమ్మడి కెరీర్ విషయానికి వస్తే 'లోఫర్' తర్వాత బాలీవుడ్ లో బిజీ అయిన సంగతి తెలిసిందే. హిందీలో బ్యాక్ టూ బ్యాక్ సక్సెస్ లు అందుకుని దూసుకుపోతుంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com